## అభివృద్ధి లేదు..అవినీతి తగ్గలేదు....

### మాజీ మంత్రి డాక్టర్ డి.ఎల్ రవీంద్రారెడ్డి

**ఖాజీపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త:**



మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి కూటమి ప్రభుత్వంపై పలు విమర్శలు గుప్పించారు. బుధవారం సమావేశంలో డిఎల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అవినీతి తగ్గలేదనీ అభివృద్ధి అనేది కానరావడం లేదన్నారు. ఖాజీపేటలో మాజీ మంత్రి సొంత వీధిలో రోడ్ల పరిస్థితులు ఇలా ఉంటే మిగతాచోట్ల ఎలా ఉంటుందో మీరే ఊహించుకోవాలని అన్నారు. తాను ఏ పార్టీకి మద్దతుగా మాట్లాడటం లేదన్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే చంద్రబాబు నేల విడిచి సాము చేస్తున్నట్లు ఉంది అని అన్నారు. సమస్యల సత్వర పరిష్కారానికి ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ లో ఒక సమస్య కూడా పరిష్కారం కావడం లేదన్నారు. అసలైన వికలాంగుల పెన్షన్లు తీసేసి అనర్హుల పెన్షన్లు కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు ఫ్యాక్స్ మిషన్ పెట్టి ఫిర్యాదులను పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదుఅ నీ.. మంచి పనులు చేస్తేనే ఆరుసార్లు ఎమ్మెల్యే అయ్యాను అనీ ప్రజలకు సేవచేసి మంచిపేరు తెచ్చుకోవాలనీ సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**కలికిరి, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

మండలంలోని గ్రామాల్లో వినాయక చవితి పండగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలికిరి సీఐ అనిల్‌కుమార్ ప్రజలకు సూచించారు. బుధవారం మండలంలోని గుండ్లూరు, మహల్, రంగనాథపురం, చీకటిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో వినాయకుని మండపాలు ఏర్పాటు చేసే ప్రదేశాలు సీఐ సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండపాల వద్ద విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలని మండపాల వద్ద అశ్లీల నృత్యాలు నేరమన్నారు. నిమజ్జనం రోజు మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసుల నిబంధనలు తప్పక మండపాల నిర్వాహకులు పాటించాలన్నారు. పోలీసు అధికారుల, ట్రాన్స్‌కో అధికారుల అనుమతి కూడా పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రఫీ, కానిస్టేబుల్ ఎల్.రాజా, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**బద్వేలు, ఆగస్టు 20, ప్రభాతవార్త**

రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి బద్వేల్ పట్టణ ప్రజలకు మరియు బద్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామంలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని బద్వేల్ పోలీస్ స్టేషన్ సిఐ లింగప్ప పేర్కొన్నారు. నాయక విగ్రహ ప్రతిష్ట సందర్భముగా కానీ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని మరియు విగ్రహ ప్రతిష్టకు ఏర్పాటు చేసుకునే వినాయక కమిటీ సభ్యులు వినాయక విగ్రహ ప్రతిష్టకు సంబంధించి పోలీసుల ద్వారా అవసరమైనటువంటి ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. విగ్రహ ప్రతిష్ట సమయంలో కానీ విగ్రహాన్ని ఊరేగింపు చేసే సమయంలో గానీ నిమజ్జనం సమయంలో గానీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసే నిమిత్తము అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని ఈ విషయాన్ని మీడియా ద్వారా ఆయన తెలియజేశారు.

## అత్యుత్తమ పనితీరుకు ప్రశంసలు

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

కడప జిల్లాలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన డీఎస్పీలు, సీఐలకు బుధవారం కడపలో జరిగిన నేర సమీక్ష సమావేశం అనంతరం జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించారు. అదనపు ఎస్పీ కె.ప్రకాష్‌బాబుతో పాటు డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు సిబ్బందిని ప్రశంసా పత్రాలు అందజేసి జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందిని కర్నూలు రేంజ్ డీఐజీ డా.కోయ ప్రవీణ్ ప్రశంసించారు. డీఐజీ ప్రశంసా పత్రాలను నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## మహా ధర్నా పోస్టర్ విడుదల



**పులివెందుల, ఆగస్ట్ 20, ప్రభాత వార్త:**

ఈనెల 25 న విజయవాడ లో ధర్నా చౌక్ నందు డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం స్థానిక ఎంఆర్సి కార్యాలయం నందు 2003 డిఎస్సీ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా 2003 డీఎస్సీ జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వరరెడ్డి, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 ప్రకారం వీరికి పాత పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో 2003 డీఎస్సీ కు సంబంధించినటువంటి ఉపాధ్యాయులు , పి. విశ్వనాథరెడ్డి, సుమలత, రాఘవేంద్రమ్మ, పి. చంద్రబాబు రెడ్డి వి. శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ బోయకొండ పాలకమండలి సభ్యులుగా.మాదిరాజు

**రామసముద్రం ఆగస్టు 20 ప్రభాతవార్త**



ఉమ్మడి చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిరాజు లక్ష్మణరాజు ( పతిరాజు) దరఖాస్తు చేశారు. సోమవారం పతిరాజు కూటమి నాయకులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, వందలాదిమంది కార్యకర్తలతో కలిసి బోయకొండకు చేరుకున్నారు. పాలకమండలి సభ్యులుగా దరఖాస్తు పత్రాన్ని ఈవో ఏకాంబరంకు అందజేశారు. శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంకు 13 మంది సభ్యులు నియమించడం జరుగుతుంది. ఇందులో సభ్యులు ఒకరిని చైర్మన్ గా ఎన్నుకుంటారు. కూటమి ప్రభుత్వం తరఫున బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ గా లక్ష్మణ రాజును ఖరారు చేయడంతో ఆయన సభ్యులుగా నామినేషన్ వేశారు. ఈనెల 27 తేది వరకు నామినేషన్ పత్రాలను ఈవో ఏకాంబరం స్వీకరించనున్నారు ఆ తరువాత చైర్మన్, సభ్యులను ఎన్నుకొనున్నారు. ఈ సందర్భంగా పతిరాజు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశానుసారం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం సభ్యులుగా దరఖాస్తు చేసినట్లు తెలిపారు. బోయకొండ ఆలయంను మరింత అభివృద్ధి చేసేందుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. తొలి నుండి తెలుగుదేశం పార్టీకి వీరాభిమానిగా పతిరాజు కొనసాగారు. ఈయన సేవలను గుర్తించి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అవకాశాన్ని కల్పించారు.

## పండుగను ప్రశాంతంగా నిర్వహించాలి



**ముద్దనూరు.ఆగస్టు20. ప్రభాతవార్త:**

మండలంలోని ప్రజలు వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని బుధవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై మైనుద్దీన్ పీస్ కమిటీ సభ్యుల తో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మండపాల వద్ద పోలీసులు మరియు విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, ఊరేగింపులో డీజే నిషేధం అలాగే మద్యం సేవించరాదనీ,ప్రభుత్వ నిబంధనలు పాటించి వినాయకుల మండపాల దగ్గర కమిటీ సభ్యులు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని నిర్వాకులదే పూర్తి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా పండగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సైన్స్ పైన అవగాహన కలిగి ఉండాలి

**దువ్వూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:**




విద్యార్థులు, ప్రజలు అందరూ ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని అదేవిధంగా సైన్స్ పైన అవగాహన కలిగి ఉండాలని జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.వి దుర్గన్న అన్నారు. బుధవారం జాతీయ శాస్త్రీయ దృక్పథం దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీనివాస జూనియర్ కాలేజ్ నందు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ద్వారా సమాజం ముందుకు వెళుతుందని భారతదేశం ఎన్నో రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. శాస్త్రీయ తనం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి, సుబ్బయ్య, గురు లాల్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ సెక్రటరీకి ఘనంగా సన్మానం



సెక్రటరీకి సన్మానంచేస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్త :**

మదనపల్లె మండలం కురవంక గ్రామ పంచాయితీ సెక్రటరీ మణికుమార్‌కు ఉత్తమ పంచాయితీ సెక్రటరీ అవార్డు అందుకోవడంతో నవజీవన్ వేల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 1వ వార్డు మెంబర్, సొసైటి ప్రధాన కార్యదర్శి జి.క్రిష్ణమూర్తి అభినందించారు. బుధవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ పసుపులేటి చలపతి హాజరయ్యారు. ఈసందర్భంగా సర్పంచ్, క్రిష్ణమూర్తిల కలసి మణికుమార్‌కి పుష్పగుచ్ఛం ఇచ్చి, పూలమాలవేసి శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సర్పంచ్ చలపతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌చే పంచాయితీ కార్యదర్శి మణికుమార్ బెస్ట్ పంచాయితీ కార్యదర్శిగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకోవడం అభినందనలు తెలపారు. సెక్రటరీ మణికుమార్ మాట్లాడుతూ ఈసన్మానంతో నాపై మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యలయం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొణిదాల లోకేష్‌నాయుడుచే ఆర్థికసాయం

**కురబలకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త :**



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

కురబలకోటకు చెందిన కిడ్నీ బాధితురాలు చిన్నారి అల్ఫియాకు టిడిపికి చెందిన ఎన్ఆర్ఐ యువనాయుడు కొణిదాల లోకేష్ నాయుడు ఆర్థికసాయం అందజేశారు. కురబలకోటకు చెందిన వేంపల్లి ఇమామ్‌బాషా కుమార్తె చిన్నారి అల్ఫియా కిడ్నిలో అనారోగ్యానికి గురై బెంగుళూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతోంది. వైద్యచికిత్సల నిమిత్తం భారీమొత్తంలో ఆసుపత్రికి ఫీజులు చెల్లించాల్సి ఉంది. ఆర్థిక స్థోమత లేని ఇమామ్‌బాషా తమను ఆదుకోవాలంటూ విన్నవించడం జరిగింది. దీంతో టిడిపి నాయకులు స్పందించి బుధవారం రూ.15వేలు ఆర్థికసాయం అంద చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాజ్‌కమిటీ సభ్యులు పఠాన్‌ఖాదర్‌ఖాన్, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అయూబ్‌బాషాలు పాల్గొన్నారు.

## బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి




**మదనపల్లి క్రైమ్ ఆగస్టు 20 ప్రభాతవార్త.**

బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకుడు బోడం రాజశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో తమ బీసీలు ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వటం జరిగిందన్నారు. ఆ సమయంలోనే బీసీలు హక్కులకు సంబంధించిన కొన్ని డిమాండ్స్ వారి ముందు ఉంచడం జరిగిందని, అయితే అవి ఇప్పటివరకు నెరవేర లేకపోవడం బాధాకరమన్నారు. కులగణనను వెంటనే నిర్వహించి, బీసీ రిజర్వేషన్లు మార్పులు చేయాలని కోరారు. బీసీ హక్కుల పోరాట సమితికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా సిద్దయ్య, మహిళా కార్యదర్శిగా నిర్మల, కార్యనిర్వాహక కార్యదర్శిగా పార్వతి, మహిళా వైస్ ప్రెసిడెంట్ గా అనురాధ, పార్లమెంట్ కార్యదర్శిగా లక్ష్మీనారాయణ లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతిని హత్య కేసుగా మార్పు

**మదనపల్లె క్రైమ్, ఆగస్టు 20 ప్రభాతవార్త.**

అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వెస్ట్ బెంగాల్ యువకుడి కేసును హత్యకేసుగా మార్పు చేస్తున్నట్లు రైల్వే సిఐ అశోక్ కుమార్ తెలిపారు. మదనపల్లె మండలం, సిటియం గ్రామం లోని రైల్వే బ్రిడ్జ్ నందు గత మూడు రోజుల క్రితం వెస్ట్ బెంగాల్ చెందిన ఖదీర్ (30) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసింది. కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు పోస్ట్ మార్టం నివేదిక ఆధారంగా హత్యకేసుగా మార్పు చేశారు. గంజాయి నేపథ్యంలో హత్య జరిగినట్లు తెలుస్తోంది. ఇద్దరు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

## అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి

**రామసముద్రం ఆగస్ట్20 ప్రభాతవార్త**

మండల పోలీస్ స్టేషన్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలో జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై. డి. రమేష్ బాబు తెలిపారు. మండపాల నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విద్యుత్ శాఖ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని.అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివాదాస్పద స్థలాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక విగ్రహాలు ప్రతిష్టించకూడదని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని మండపం దగ్గర రాత్రి సమయాల్లో కొందరు కచ్చితంగా ఉండాలన్నారు. భక్తి భావంతో సాంప్రదాయబద్ధంగా ప్రతి ఒక్కరూ పండగ జరుపుకోవాలని ఆయన సూచించారు. లౌడ్ స్పీకర్లు ప్రతిరోజు రాత్రి 10:00 నుండి ఉదయం 6 గంటల వరకు ఎట్టి పరిస్థితులను వినియోగించరాదని అసభ్యకరమైన అశ్లీల నృత్యాలు ప్రదర్శించరాదని ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై రమేష్ బాబు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైర్మన్‌గా కందూరి నాగేశ్వర్ నాయుడు

**రాయచోటి, ఆగస్టు 20 ప్రభాతవార్త.**



రాష్ట్ర పాలకిరి చైర్మన్ గా బుధవారం విజయవాడలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ బీసీ వెల్ఫేర్ ఉమాదేవి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా రాష్ట్ర పాలయకిరి చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు పార్టీ స్థాపించడం నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా 2013లో సర్పంచ్ గా జిల్లా కార్యదర్శిగా 2024 లో రాయచోటి ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి గెలుపునకు కృషి చేయడం జరిగిందన్నారు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్టు చేసిన సమయంలో కూడా ముఖ్యమంత్రి విడుదల కోసం ఎన్నో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు అంతేకాకుండా మన ఐటీ శాఖ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసిన సమయంలో ఆయనతోపాటు పాదయాత్రలో సుమారు ఆయన వెంట నడిచామన్నారు తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికే తగిన గుర్తింపు ఉంటుందన్నారు తన సేవలు గుర్తించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పాల ఏకిరి ఏకిలా వ్యాకుల నాయన వారి సంక్షేమ అభివృద్ధి సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు తనకి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి రాష్ట్ర రవాణా క్రీడా యోజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు వీరు నాకు ఇచ్చిన బాధ్యతను నేను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలియజేశారు రాష్ట్ర పాలఏకిరి కులస్తుల అందరికీ అందుబాటులో ఉంటానని వారి ఆశయాల కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు పార్టీ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తారని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి అర్నిసుల కృషి చేస్తానని అన్నారు

## ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

**రాయచోటి, ఆగస్టు 20 ప్రభాతవార్త.**

అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామం పొట్టి రెడ్డి గారి పల్లి వెలిసిన శ్రీ శ్రీ సీతారామ లక్ష్మణ ఆలయమునకు సంబంధించి అర్చకులు విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ చట్టం 30., 87 పబ్లికేషన్ రిజిస్ట్రేషన్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేస్తూ అన్నమయ్య జిల్లా దేవాలయ శాఖ తనిఖీ అధికార శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సదరు రిజిస్ట్రేషన్ పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో ఏడు రోజుల్లోపు అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికార వారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలని విన్నవించారు. గ్రామస్తులు చిన్న మస్తాన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వైవి రెడ్డి ఆనందరెడ్డి, సాంబశివారెడ్డి సహదేవరెడ్డి, రమణారెడ్డి, రామచంద్ర రెడ్డి, శివా చారి,నాని లు కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ప్రకటనలో తెలియజేశారు.

## ప్రపంచ దోమల దినోత్సవం



**సిద్ధవటం ఆగస్టు 20 ప్రభాతవార్త**

సిద్ధవటంనలంద పాఠశాల నందు పొన్నవోలు కొత్తపల్లి వైద్య అధికారి జె. ప్రవీణ్ కుమార్ మరియు సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం గురించి ఆ పాఠశాలలోని పిల్లలకు మరియు ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవంగా పాటిస్తారని కారణం బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ గుర్తుచేసుకునే రోజు. ఇది ప్రపంచ దోమల దినోత్సవాన్ని పాటించడం సర్ రోనాల్డ్ రాస్ కు నివాళి అర్పిస్తారు సర్ రోనాల్డ్ రాస్ మలేరియా మరియు దోమల మధ్య సంబంధం ఉందని ఆయన 1897 లో కనుగొన్నారు సర్ రోనాల్డ్ రాస్ గారు 1902 లో ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతిని కూడా అందుకున్నారు. ఈ మలేరియా ఆడ అనాఫిలిస్ దోమ మనుషులను కుట్టినప్పుడు అది మలేరియా పరాన్న జీవిని వారి శరీరంలోకి బదిలీ చేస్తుందని అతను కనుగొన్నాడు. 2025 ప్రపంచ దోమల దినోత్సవం యొక్క ఉద్దేశం మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయడం. ఈ సంవత్సరం మలేరియా నివారణ గుర్తింపు. మరియు చికిత్సను ప్రాప్యతలో అంతరాలను మూసివేయడం యొక్క ప్రాముఖ్యతను ముఖ్యాంశముగా చేస్తుంది. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ సూపర్వైజర్స్ మోలాలి. సిహెచ్ఓ లోకేశ్వరి. హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య ఆశ ఓబులమ్మ భారతి పద్మ కళావతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య. ఉపాధ్యాయులు. విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న పెన్నా నది

**సిద్ధవటం ఆగస్టు 20 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన సిద్ధవటం లో లెవెల్ కాజ్వే పై బుధవారం పెన్నా నది పరవళ్ళు తొక్కుతు ఉధృతంగా ప్రవహిస్తుంది ఎగువ ప్ ప్రాంతాల్లో నది ప్రవాహ ప్రాంతాల్లో అధికంగా వర్షాలు కురవడంతో కుందు నదికి వరద నీరు అధికంగా రావడంతో పెన్నానదికి వరద తాకిడి పెరిగింది లోకాజ్వే బ్రిడ్జి వద్ద ఎస్సై మహమ్మద్ రఫీ పెన్నానది లోనికి ఎవరిని దిగనివ్వకుండా ఇద్దరు కానిస్టేబుల్ పెన్నా నది వద్ద ఉంచడం అయినది పెన్నా నదిలో సుడిగుండాలు ఉన్నాయని ఎవరైనా కొత్త వ్యక్తులు స్థానికులు చేపలు పట్టేవారు ఎవరు దిగవద్దని ఎస్ఐ హెచ్చరించారు

## తూము నీరు వృథా - పట్టించుకోని అధికారులు

**పెండ్లిమర్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

మండలంలోని కోనాయపల్లె గ్రామంలోని చెరువు తూము నుంచి నీరు వృథాగా పోతున్నా నీటి పారుదల శాఖాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో భవిష్యత్తులో నీటి గండం తప్పదని ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. సమృద్ధిగా వర్షాలు కురవడంతో చెరువుకు జలకళ ఉట్టిపడుతోంది. చెరువు నిండడంతో ఆయకట్టు రైతులకు పంటలు పండడమే కాకుండా పరిసర ప్రాంత బావుల్లో భూగర్భ జలాలకు సైతం లోటు ఉండదు. ఇటీవల కాలంలో చెరువుకు సంబంధించిన తూము మరమ్మతులు సక్రమంగా చేయకపోగా చెరువు ఆనుకొని రోడ్డు అరకొరగా నిర్మించడం వలన చెరువు నీరు వృథాగా వంకలో కలుస్తోంది. కోనాయపల్లె చెరువు నీటిని సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో అందివ్వగలిగితే మండలంలోని సుమారు 200 నుంచి 300 ఎకరాలకు సాగునీటిని అందివ్వడానికి వీలవుతుంది. అధికారులు దీనిపై దృష్టి సారించి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## బ్రహ్మంగారి జిల్లా సాధన సమితి కమిటీ ఏర్పాటు



**బద్వేల్ అర్బన్ ,ఆగస్టు 20, ప్రభాతవార్త**

పట్టణంలోని పెన్షనర్ అసోసియేషన్ హోమ్ లో బుధవారం బ్రహ్మంగారి జిల్లా సాధన సమితి నూతన కమిటీ ఏర్పాటు చేశారు., ఈ కమిటీకి అధ్యక్షులుగా, దేవి రెడ్డి బ్రహ్మారెడ్డి , గౌరవాధ్యక్షులుగా కత్తి బ్రహ్మయ్య , బీసీ రమణ , వర్కింగ్ ప్రెసిడెంట్గా, చంద్రశేఖర్ యాదవ్ , ప్రధాన కార్యదర్శిగా, దుంపల చంద్ర ఓబుల్ రెడ్డి , కోశాధికారిగా. సివి నాగేశ్వరరావు , ఉపాధ్యక్షులుగా. ఏం పిచ్చయ్య , సహాయ కార్యదర్శులుగా, సింగసాని కిరణ్, ఓ ఎస్ వి ప్రసాద్, , ఇమ్మానియేల్ లతో పాటు, సంయుక్త కార్యదర్శిగా కేశవయ్య, గౌస్ పీర్, ప్రచార కార్యదర్శిగా, కావేటి రమేష్ యాదవ్ సాంస్కృతిక విభాగం సెక్రటరీగా, ఇరుపోతుల శ్రీనివాస్ వర్మ , ఈ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి జిల్లా సాధన సమితిగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## ప్రపంచ శాంతి ర్యాలీని విజయవంతం చేయండి



**వేంపల్లె: ఆగస్టు 20 (ప్రభాత వార్త):**

వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం వేంపల్లిలో శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి , మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగేశ్వర బాబులు తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు స్థానిక చైతన్య హైస్కూల్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఈ శాంతి ర్యాలీ ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి కోసమే ఈ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు వారు శాంతి ర్యాలీ నిర్వహించుటకు అనుమతులు ఇవ్వవలసిందిగా వేంపల్లె సీఐ నరసింహులు ను బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు కలిసి విన్నవించారు. సీఐ ని కలిసిన వారిలో రీజనల్ చైర్మన్ చల్లా బాలాజీ, ఈసీ ఎమర్జెన్సీ బత్తల చలపతి, మానవత కన్వీనర్ బొజ్జ రంగారెడ్డి, గురుప్రసాద్, డాక్టర్ రాజారావు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు,రాజనీతిజ్ఞుడు



**వేంపల్లి: ఆగస్టు 20 (ప్రభాత వార్త):**

భారతరత్న ,భారత మాజీ ప్రధాని ,ఏఐసిసి మాజీ అధ్యక్షులు స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు , రాజనీతిజ్ఞుడు,కారణ జన్ముడు,యుగ పురుషుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు.బుధవారం వేంపల్లిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వాలలో మహిళలకు 33 రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారతకు కృషిచేసిన మహిళ పక్షపాతి రాజీవ్ గాంధీ. 73 ,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన అసలు సిసలైన గాంధీయవాది స్వర్గీయ రాజీవ్.రాజీవ్ గాంధీ దేశంలో ఎలక్ట్రానిక్, సమాచార విప్లవానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం ,పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధృవ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,నాగరాజు, ఐచర్ రమణ, వినయ్, సాయి, రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షులు కుంచం వెంకటసుబ్బారెడ్డి, ఆ పార్టీ నాయకులు కృష్ణ, సాధక్ వల్లి,ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

## దోమల దినోత్సవ ర్యాలీ విజయవంతం



**కలికిరి, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, జిల్లా మలేరియా అధికారి అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు కలికిరి ఏఎన్ఆర్ కాలనీలో మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.ప్రసన్న, కమ్యూనిటీ వైద్యశాల వైద్యాధికారులు డా.వెంకటేష్, డా.కిర్ల ఆధ్వర్యంలో మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎస్‌హెచ్‌ఏలు ప్రతిజ్ఞ చేసి దోమల నివారణ దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణ నినాదాలతో కలికిరిలోని ఏఎన్ఆర్ కాలనీలో ర్యాలీ చేయడం జరిగింది. వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణ నినాదాలతో కలికిరిలోని ఏఎన్ఆర్ కాలనీలో ర్యాలీ చేయడం జరిగింది. దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోధకాలు వంటి వ్యాధులు వస్తాయని కీటక జనీత వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి వారం ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా చేయాలని ఇంటిలో మరియు పరిసరాలలో నిలువ నీరు లేకుండా చేయాలని ఆరోగ్య విద్య ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ సబ్ యూనిట్ అధికారి ముజీబ్ బాషా, సీహెచ్ఓ శాంతి, సూపర్‌వైజర్లు సుధాకర్, గిరిజ, హెల్త్ అసిస్టెంట్‌లు షఫీ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పంపిణీ

**ఓబులవారిపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన ఓబులవారిపల్లి లో రాజేశ్వరి అనే మహిళకు సీఎం సహాయని చెక్కులను పంపిణీ చేసి ప్రభుత్వ పథకాల గురించి బుధవారం రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు అరవ శ్రీధర్ మరియు కోటమి నాయకులు నియోజకవర్గం అంతా సుడిగాలి పర్యటన చేపట్టి సీఎంసహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ పథకాల గురించి ప్రభుత్వ పనితీరు గురించి ప్రభుత్వ అభివృద్ధి గురించివివరించారు ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాజంపేట, ఆగస్టు20ప్రభాతవార్త

ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించింది. సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకోవాలని సబ్ కలెక్టర్ భావనకి వినత పత్రం అందజేశారు. ఈ ధర్నా ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి సభ్యులు పి ఎల్ నరసింహులు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గంగాధర్,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఈ నాగేశ్వరరావులు మాట్లాడుతూ చదువుకున్న లక్షలాదిమంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో స్వయం ఉపాధిగా ఆటోలు, వ్యానులు, ట్యాక్సీలను ప్రైవేట్ ఫైనాన్సర్లు నుండి అప్పులు తీసుకుని మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను చేరవేస్తూ ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు పన్నులు చెల్లిస్తున్నారన్నారు. 2024ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీల మేరకు ఆటోడ్రైవర్లు,మోటరు కార్మికులకు వాహనమిత్ర క్రింద 15 వేలు ఇస్తామని, జరిమానాలు పెంచే జీ.ఓ.నెం: 21, 31ను రద్దు చేస్తామని, మోటర్ రంగ కార్మికులకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేస్తామని, ప్రతి ఆటో కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని, ఉచితంగా చంద్రన్న ప్రమాద భీమా 10 లక్షలు అమలు చేస్తామని, పక్క రాష్ట్రాలకంటే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకుండా ఆటో కార్మికులను గాలి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చలానాలను రద్దుచేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి సికిందర్ సిపిఐ ఏరియా కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా , ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు. నాగేంద్ర మోలా, రమణ, గుండాలు ,బలరా, రమణయ్య, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు

## రేపు మెగా జాబ్ మేళా

బద్వేలు అర్బన్, ఆగస్టు 20, ప్రభాత వార్త

పట్టణంలోని శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ (అటానమస్) కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ న మెగా జాబ్ మేళా జరగనుందని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ తెలిపారు. ఈ జాబ్ మేళాలో అపోలో, డా"రెడ్డీస్ గ్రో ఇవి, హెట్రో డ్రగ్ లిమిటెడ్, గ్రీన్ టెక్ లాంటి 16 కంపెనీల లో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్టు ఆయన తెలిపారు. 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసు తో పాటు 10వ తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఉదయం 09:00 గంటలకు రెజ్యూమ్‌తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని ఆయన తెలిపారు. వివరాలకు 9553356123, 9912115622, 9182335843 నెంబర్లు సంప్రదించలన్నారు.

## దోమల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత



బద్వేలు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త

దోమలను నియంత్రించినప్పుడే ప్రజలు సంపూర్ణ ఆర్యోగ్యగా ఉండగలరని మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ గురుకులంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ దోమ యొక్క జీర్ణాశయ ఇతర ప్రేగులలో మలేరియా పరాన్న జీవిని కనుగొని, మలేరియ దోమ ద్వారా, ఆరోగ్య వంతులయిన మానవులకు వ్యాప్తి చెందుతుందని రుజువు చేయడం జరిగిందన్నారు. దోమలను వృద్ధి చెందే ప్రదేశాలను పూర్తిగా తొలగించాలన్నారు. అలాగే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి శరత్ చంద్ర, హెడ్మాస్టర్ గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ భానుమతి, సూపర్వైజర్ శివరామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు జనార్దన్ రావు, శ్రీరామయ్య, వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బ్యాంకుల్లోనే జీతాలు జమ చేయాలి




(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు బ్యాంకులకు జీతాలు జమ చేయాలని చెప్పి సర్కులర్ పాస్ చేసింది, రద్దు చేయాలని, రాజంపేట మున్సిపల్ ఆఫీస్ దగ్గర సిఐటియు మరియు మున్సిపల్ కార్మికులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, మున్సిపల్ కార్మిక నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల మూడవ తేదీన చేసిన సర్కులర్ను రద్దు చేయాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరినీ కూడా యాక్సెస్ బ్యాంక్‌లో అకౌంట్ ఓపెన్ చేయాలని, మున్సిపల్ కమిషనర్లు కార్మికుల పైన ఒత్తిడి చేస్తున్నారు. రాజంపేట మున్సిపాలిటీలో 25 మంది బదిలీ వర్కర్స్ పనిచేస్తున్నారు . మూడు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదు. మేం కమిషనర్ ను కలిసినా కూడా బిల్లులు పెట్టినాము పైనుంచి పాస్ కావడం లేదు అని చెపుతున్నారు తప్ప పరిష్కారం కావడం లేదు. వెంటనే కార్మికులకు మూడు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ, ప్రసాదు, ఎం రమణ, పందు రవిశంకర్, ఓబయ్య పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్లో హాజరైన మాజీ ఎమ్మెల్యే

యర్రగుంట్ల ఆగస్టు 20 ప్రభాతవార్త



జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే బుధవారం యర్రగుంట్ల పోలీస్ స్టేషన్ కు హాజరయ్యారు. ఇటీవల పులివెందుల ఉప ఎన్నికల సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్ట్‌కు సంబంధించి యర్రగుంట్లలో మాజీ ఎమ్మెల్యే మూలే సుధీర్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ఏటువంటి అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహించాలని ఎమ్మెల్యేతో పాటు మరికొంతమంది పై కేసు నమోదు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే, కేసుకు సంబంధించి బుధవారం వాయిదా నిమిత్తం ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్కు హాజరయ్యారు. ఈ సమయంలో మాజీ ఎమ్మెల్యే వెంట జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## యాష్ వాహనాల మీద చర్యలు తీసుకోండి

యర్రగుంట్ల ఆగస్టు 20 ప్రభాతవార్త



ఆర్టిపిపి ప్లాంట్ నుండి మరియు యాష్ పాండ్ నుండి యాష్ తీసుకు వెళ్లే నిమిత్తం ప్రతిరోజు ట్యాంకర్లు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు లాంటి వాహనాలు వందల సంఖ్యలో ఆర్టిపిపికి వెళ్లుతుంటాయి. యాష్ కొరకు ఆర్టిపిపికి వస్తున్న వాహనాలు మీతిమీరిన అధిక లోడు మరియు స్పీడుతో మాకు అడ్డు అదుపు లేదు అన్నట్లుగా తిరుగుతున్నాయి. అధిక లోడుతో సరిగా పట్టలు కూడా కట్టుకోకుండా గాలిలోకి యాష్‌ను వదులు వేళ్లతున్నారు. యాష్ వాహనాలను ఎక్కడ పడితే అక్కడ రోడ్ల మీదనే నిలుపుదల (పార్కింగ్) చేస్తున్నారు. కావున మా సూచనలను పరిశీలించి ప్రమాదాలను నివారించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నావన్నారు.

## సైకో తండ్రి నుంచి రక్షణ కల్పించిన పోలీసులు

యర్రగుంట్ల ఆగస్టు 20 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని స్మశానంలో గుంతలు తీసుకుంటూ జీవించే హనుమంతుకి ముగ్గురు పిల్లలు. భార్య కువైట్ కి వెళ్లడంతో మద్యం మత్తులో పిల్లలను కొట్టి హింసించడం గమనించిన యర్రగుంట్ల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రాజారెడ్డి సిఐ విశ్వనాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో సీఐ ఆదేశాల మేరకు అంకాలమ్మ అనే చిన్నారిని మహిళ కానిస్టేబుల్ జయంతి వెంటపెట్టుకుని తిప్పలూరు గ్రామంలోని ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథాశ్రమానికి తరలించారు.

## షెడ్డును సందర్శించిన ఎంపిడిఓ గఫూర్

రామసముద్రం ఆగస్టు20 ప్రభాతవార్త



మండలం, మూగవాడి గ్రామపంచాయతీలో డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్, ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డును సందర్శించారు. ఎం.గొల్లపల్లిలోని అంగన్వాడి కేంద్రంలో తనిఖీ చేసి హాజరు పట్టీని పరిశీలించారు. అంగన్వా సిబ్బందితో మాట్లాడుతూ పిల్లలకు సక్రమంగా భోజనం అందజేయాలాన్నారు ఏఎన్ఎం ఆశా వర్కర్స్ తో కలిసి ఫీల్డ్ విజిట్ చేసి సీజనల్ వ్యాదులు పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గఫూర్,పంచాయతీ కార్యదర్శి విష్ణు, ఏఎన్ఎం, ఎమ్.ఎల్.హెచ్.పి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బౌద్ధ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలిరండి

### బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు

పీలేరు ఆగస్టు 20 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న బాస్ నాయకులు

మదనపల్లి బుద్ధుని కొండలో జరిగే బౌద్ధ సమ్మేళన కార్యక్రమానికి బుద్ధిస్టులు, అంబేద్కరిస్టులు సమాజ హితం కోరే కుల సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు కోరారు. పాలకుంట శ్రీనివాసులు బుధవారం పీలేరులో బాస్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో మదనపల్లి బుద్ధుని కొండలో దక్షిణాది రాష్ట్రాల బహుజన నాయకులు మరియు తెలంగాణ ,కర్ణాటక ,తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన బౌద్ధ భిక్షువులతో బౌద్ధ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించి నూతన బుద్ధుని విగ్రహాన్ని పునప్రతిష్టిస్తారని ..ఈ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు చిదంబరం పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమావలవన్ తో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి బహుజన నాయకులు మరియు బౌద్ధ భిక్షువులు హాజరవుతున్నారని కావున బౌద్ధ సమ్మేళన కార్యక్రమానికి బుద్ధిస్టులు, కుల సంఘ నాయకులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యల హాజరై జయప్రదం చేయవలసిందిగా పాలకుంట శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి గురవయ్య,గుండ్లూరి రవీంద్ర, వంగిమళ్ళ గురునాథ,సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం నందు డీలర్ల సమావేశం

సుండుపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తహసిల్దార్ అధ్యక్షతన బుధవారం డీలర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ అందరు డీలర్లు ప్రతి నెల 26 తేదీ నుండి 30 వరకు వయోవృద్ధులకు, దివ్యాంగులకు, మంచానికే పరిమితమై వివిధ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు తప్పకుండా పంపిణీ చేయవలెనని తెలియజేశారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తాసిల్దార్ రవి కుమార్ మాట్లాడుతూ కొందరు డీలర్లు షాపు దగ్గరకు వచ్చిన కార్డుదారులను ఆ గౌరవంగా మాట్లాడుతున్నారని అది మంచి పద్ధతి కాదని వచ్చిన వారితో గౌరవంగా మాట్లాడడం మంచి పద్ధతిని తెలియజేశారు. అనంతరం తాసిల్దార్, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి కలిసి సుండుపల్లి షాప్ నెంబర్ 09ని తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డీలర్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్జల్ మరియు డీలర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా..




సుండుపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా. డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయవరం నందు దోమల పై అవగాహనా, ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ. దోమల ద్వారా మలేరియా, డెంగీ, చిక్కెన్. గుణ్యా, మెదడు వాపు, బోధవ్యాధి (ఫైలేరియా ) వస్తుంది. కావున ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలి. మరియు కొబ్బరి చిప్పలు పాత టయర్లు, కూల్లర్స్‌లో నీరు నిలవలేకుండా చూసుకోవాలి. వాటర్ ట్యాంక్‌ల పై మూతలు ఉంటే టట్టు చూసుకోవాలి. ప్రతి శుక్రవారం ఇంటిలోని నీటి పత్రాలు శుభ్రపరచుకోవాలి. తప్పనిసరిగా దోమతెరాలు వాడాలి. రాత్రి పూట వేపాకు పొగవేసుకోవాలి. అని అవగాహనా కల్పించారు. ఈ ప్రోగ్రాము నందు ఎంపీహెఇఒ వీర నారాయణ సిహెచ్ఓస్, ఏఎన్ఎమ్స్, ఎల్ టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి మోసం గ్యారంటి

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్త :

పట్టణంలోని 1వ వార్డులో బాబు ష్యూరిటి–మోసం గ్యారింటి అనే కార్యక్రమాన్ని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సారఅహ్మద్ నిర్వహించారు. బుధవారం 1వ వార్డు కౌన్సిలర్ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, షమీం అస్లాంలు వైకాపా నాయకులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయం సాగు చేసుకునేందుకు ఎలాంటి ఎరువులు దొరకడం లేదని, బెల్టుషాపులు మాత్రం వీధి వీధిన వెలిసాయని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజలకు మోసం చేసిన విధానాల గురించి వివరించారు. కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం నడిస్తే వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత గుడ్‌బుక్ ద్వారా కార్యకర్తలకు 2.0లో జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తారన్నారు. నిమ్మనపల్లె మండలం సామకోటివారిపల్లె పంచాయితీ, అగ్రహారంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్‌లు మహదేవ్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రహీం, సురేంద్ర, మంజుల, వినూతాబాయి, మిట్టీ మల్లికార్జురెడ్డి, నూర్ మోదీన్‌బాషా, చలపతి, శ్రీరాములు, శ్రీకాంత్ శంకర్‌నాయక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటా కార్యక్రమంలో వైసిపి నాయకులు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు నివారించుకోవచ్చు



లక్కిరెడ్డిపల్లి, ఆగస్టు 20; ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే దోమలను నివారించవచ్చని మలేరియా సభ్యునిగా ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా లక్కిరెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ నుంచి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి ఇంటికి వెళ్లి దోమ తెరలు వాడాలని ప్రజలకు సూచించాలన్నారు ఈ దోమల వల్ల మలేరియా డెంగీ చికెన్ బోదకాలు వంటి వ్యాధులు ప్రభులే అవకాశవాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ దోమతెరలు ఉపయోగించాలన్నారు కీటక జనతా వ్యాధుల పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు ప్రతి వారం ఫ్రైడే ఫ్రైడే తప్పనిసరిగా చేయాలన్నారు ఇంటి పరిసరాలలో నిలువున్న నీరును తొలగించి అందులో బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ దేవదానం సూపర్వైజర్ మనీ హెల్త్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి వీడ్కోలు సన్మానం

కె.వి పల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త :



ఉపాధ్యాయురాలును సన్మానిస్తున్న ఎంఈఓలు

కె.వి పల్లి మండలం పాలెంగడ్డ ప్రాథమిక పాఠశాలలో గత 9 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన బండి రెడ్డెమ్మ ను బుధవారం సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా మండల విద్యా శాఖాధికారులు పి రెడ్డి భాషా, డి సుబ్రమణ్యం రెడ్డి లు విచ్చేసారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖాధికారులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా బి. రెడెమ్మ ఎంతో మంది విద్యార్థులకి చక్కగా బోధన చేసి అత్యుత్తమ ఉపాధ్యాయులలో ఒకరిగా నిలిచారని,అలాగే పాలెంగడ్డ పాఠశాలలో పచ్చదనాన్ని పెంచి,ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు చదువుకునేలా తీర్చి దిద్దారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,పాఠశాల కమిటీ సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకులను అడ్డుకోవడం అన్యాయం

పీలేరు ఆగస్టు 20 ప్రభాతవార్త :



మిథున్‌రెడ్డికి తొందరగా బెయిల్ రావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ నాయకుడు వి హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరు నుండి తిరుమలకు చేపట్టిన పాదయాత్రను చూసి కూటమి ప్రభుత్వ జీర్ణించుకోలేక నాయకులపై పోలీసుల చేత కొండపైకి పోకుండా నిర్బంధించి వారిపై దౌర్జన్యం చేసి పోలీసులు గాయపరిచినారు. ఇది చాలా దారుణమైన విషయమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజలను మోసం చేయడానికి ఆలోచిస్తుందే తప్ప మరి రాష్ట్రాన్ని రైతాంగాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచించలేదు .ఇప్పటికైనా ఇచ్చిన హామీలు ప్రజలకు నెరవేర్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పై దౌర్జన్యాలు దాడులు ఆపి పాలన కొనసాగిస్తే బాగుంటుందని కూటమి ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.

## ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న బోదేశావలి

పీలేరు ఆగస్టు 20 ప్రభాతవార్త :

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేషావలి తెలిపారు. పట్టణంలోని అజంతా టాకీస్ వద్ద ఓ కార్యాలయంలో ఆటో డ్రైవర్లతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15 న ఆంధ్రప్రదేశ్ అంతట కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఆటోలను నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లకు బ్రతుకు భారంగా మారిందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో రోజు వారి బాడుగలు జరగడం కష్టంగా మారిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆటోలను నడుపు కుంటూ జీవనం సాగిస్తున్న ఆటో కార్మికులు లక్షల మంది ఉన్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి ఆటో డ్రైవర్ లను ఆదుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు రమణ నాయక్, సయ్యద్, సుబ్రహ్మణ్యం, రవి, ఖాజా, మాధవరెడ్డి, చక్రపాణి, నరసింహులు, రాజశేఖర్, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి

గాలివీడు, ఆగస్టు 20(ప్రభాతవార్త):



అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్ లబ్దిదారులకు సూచించారు. బుధవారం హౌసింగ్ ఏఈ రమేష్‌నాయక్‌తో కలిసి వెలిగల్లు లేఔట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎల్, ఆర్ఎల్, ఆర్సీ స్టేజ్‌లో ఉన్న వాటిని పూర్తి త్వరితగతిన పూర్తి చేయాలని లబ్దిదారులకు సూచించారు. మోల్డింగ్ దశలో ఉన్న ఇళ్లకు అదనంగా బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పెన్షన్ ల తొలగింపు దారుణం

ప్రొద్దుటూరు ఆగస్టు 20 ప్రభాతవార్త



రాష్ట్రంలోని దివ్యాంగులకు అంగవైకల్య శాతం తక్కువగా ఉందన్న కారణంతో కూటమి ప్రభుత్వం వారి పెన్షన్లను తొలగించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు బుధవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఒక్క వైసీపీ నాయకుల మీద కార్యకర్తల మీదనే కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని భావించడం పొరపాటు అన్నారు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారనడానికి దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు నిదర్శనం అన్నారు. వ్యాపార వర్గాలలోను వృద్ధాప్య పింఛన్లను ఉద్యోగులలోను నిరుద్యోగుల పైన మహిళలపై కూడా ఆడబిడ్డ నిధి అమలు చేయక కక్ష సాధింపు చర్యలకు కూటమి ప్రభుత్వం చేపడుతుందని దుయ్యబట్టారు. వైయస్సార్ కడప జిల్లా పరిధిలో తొమ్మిది వేలకు పైగా పింఛన్లు తొలగించగా ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో 1100 పైగా పింఛన్లు తొలగించారని పేర్కొన్నారు. ఒక దివ్యాంగులు కె దాదాపు 52 మందికి పింఛన్లు తొలగించారని విమర్శించారు. అంగవైకల్య శాతం తక్కువగా ఉందని దివ్యాంగులకు నోటీసులు జారీ చేయడం దారుణం అన్నారు. తిరిగి దరఖాస్తు చేసుకొని అంగవైకల్య శాతం ఎక్కువ ఉందని నిరూపించుకోమనడం కూటమి ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. దివ్యాంగుల పెన్షన్లను తిరిగి పునరుద్ధరించకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. దివ్యాంగుల పింఛన్లను కొనసాగించేంతవరకు తాను నిరాహార దీక్ష చేయడానికి వెనకాడనని దివ్యంగులకు అండగా ఉంటానని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు వరికూటి ఓబు లరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి నాగేంద్ర రెడ్డి మరియు దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంగల్ రాయుడు ఆకస్మిక మృతి బాధాకరం

ఓబులవారిపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త



ఓబులవారిపల్లి మండలం శేషప్పగారి పల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి టిడిపి నాయకులు మరియు కూటమి నాయకులు ఏ చంగల్ రాయులు ఆకస్మికంగా మృతి చెందడంతో బుధవారం రైల్వే కోడూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్పు అరవ శ్రీధర్ మరియు జనసేన రాయలసీమ నాయకులు జోగినేని మనీ కూటమి నాయకులు మృతుడు కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు అండగా ఉంటాం అని అకస్మాత్తుగా మృతి చెందడంతో చాలా బాధగా ఉందన్నారు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయం అందించడంతో పాటు కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి కుటుంబం కుటుంబ సభ్యులు అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సుబ్రమణ్యం నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులు తెలుసుకోవాలి



ఒంటిమిట్ట ఆగస్టు 20( ప్రభాతవార్త)

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఒంటిమిట్ట ప్రభుత్వ వైద్యాధికారిని భావన ఆధ్వర్యంలో స్థానిక వైద్య సిబ్బంది మండల కేంద్రమైన ఒంటిమిట్ట జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరోగ్య సమస్యలపై చిట్కాలపై విద్యార్థులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ భావన, డాక్టర్ రమేష్ హాజరయ్యారు. అనంతరం వారు సమావేశంలో విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలపై వాటి నివారణ ఉపాయాలపై విద్యార్థులకు తగిన విధంగా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. జిల్లా ఇన్చార్జి వైద్యాధికారి రవిబాబు ఆల్బెండజోల్ మాత్రలు ఏ విధంగా ఉపయోగించాలో సమావేశంలో వివరించాడు. ఈ సమావేశంలో ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట వైద్య సిబ్బంది , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మశానానికి పరిష్కార మార్గం చూపిస్తాం

కాశినాయన ఆగస్టు 20( ప్రభాతవార్త)



మండలం కత్తెర గండ్ల పంచాయతీ చెన్నవరం గ్రామంలో దూదేకుల స్మశానానికి పరిష్కార మార్గం చూపిస్తా అని కాశినాయన మండలం స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ ఈరోజు ఆయన స్వయంగా చెన్నవరం గ్రామానికి వచ్చి దూదేకుల స్మశాన వాటికను పరిశీలించి ఇది పూర్వం నుండి వేసుకుంటున్నారు అని ఇక్కడే 1993లో బిజీవేముల వీరారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు కలెక్టర్‌కి చెప్పి స్మశాన స్థలం 1601 , 1617 సర్వే నెంబర్ ల పైకి నాలుగు ఎకరాల 19 సెంట్లు విస్తీర్ణం ఉన్నదని ఇది గ్రామ కంఠం గా ఉందని దీనిలో ఒక ఎకరం స్థలంను దూదేకుల స్మశాన వాటికకు కేటాయించడం జరిగింది. కానీ కొద్ది రోజులు జరిగిన తర్వాత దానిని మొత్తం అగ్రకులాల వారు ఆక్రమించుకొని గడ్డివాములు, దెబ్బలు వేసుకుంటూ దౌర్జన్యం చేస్తున్నారు అందువల్ల ఈరోజు మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ పరిశీలించి వెంటనే కలెక్టర్ దృష్టికి మరియు ఆర్డీవో గారి దృష్టికి తీసుకువెళ్లి కచ్చితంగా దూదేకుల స్మశాన వాటికకు ఎకరం స్థలం కేటాయిస్తామని ఆయన పత్రికా విలేకరులకు తెలిపారు ఈ కార్యక్రమంలో కాశి నాయన మండల సర్వేర్ స్వాతి, విలేజ్ సర్వేర్లు మధు తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటించడంతో మంచి ఫలితాలు


### ఉద్యాన శాఖ శాస్త్ర వేత్త మానస

లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 20, ప్రభాతవార్త

మామిడి లో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించడంతో మంచి ఫలితాలు సాధించవచ్చునని ఉద్యాన శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ మానస పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దప్పేపల్లి, కోనంపేట, మద్దిరేవుల గ్రామాలలోని మామిడి రైతులకు ఉద్యాన శాఖ అధికారిని మామిడి రైతులకు, రైతు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ శాస్త్రవేత్త డా. ఎస్. మానస మాట్లాడుతూ కొమ్మ కత్తిరింపుల ఆవశ్యకత, కత్తిరింపులు చేసే విధానాలను, కలుపు యాజమాన్యం గురించి వివరించారు. రైతులు తప్పనిసరిగా సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన మొక్కలతో పాటు నాణ్యమైన అధిక దిగుబడులను సాధించవచ్చునని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారి సింధూరి మాట్లాడుతూ రైతులు సమగ్రమైన యాజమాన్య పద్ధతులు వాడటం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు అని, మంచి దిగుబడులు సాధించి అధిక ఆదాయం పొందవచ్చని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కేశవయ్య, చంద్రమ్మ , ఉద్యాన సిబ్బంది,మామిడి రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# సంచార జాతులు సంస్కృతికి వారధులు



గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న పోతుగుంట రమేష్ నాయుడు, నాయకులు

రాజంపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త

సంచార జాతులు సంస్క ృతికి వారధులని, బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 30వ తారీఖున విజయవాడలో సంచార అర్ధసంచార విముక్త జాతుల దినోత్స వ సభకు ఆ సామాజిక వర్గాలు తరలిరావాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు పిలుపునిచ్చారు. రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంచార అర్ధసంచార విముక్త జాతుల దినోత్స వం సభ ఈ నెల 30వ తారీఖున విజయవాడలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంగా దానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పోతుకుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సంచార జాతులకు చెందిన వీరు దేశవ్యాప్తంగా నలుమూలల తిరుగుతూ ఆచారాలకు రూపం ఇచ్చారన్నారు. సనాతన ధర్మానికి వారదులుగా ఉండి సాంస్కృతిక వైభవం పునరుద్ధన కోసం బాటలు వేస్తూ సంచారం చేస్తున్నారన్నారు. దేశ స్వతంత్రం పోరాట సమయంలో కూడా వీరు గ్రామ గ్రామాలు తిరుగుతూ తమ పాటల ద్వారా తమ కలల ద్వారా ప్రజలను చైతన్యం చేసినటువంటి గొప్ప సాంస్క ృతిక వారసులు ఈ సంచార జాతులు వారన్నారు. అటువంటి వారిని గుర్తించి ఈనెల 30వ తారీఖున విజయవాడలో పెద్ద ఎత్తున వారి సమస్యల గురించి పెద్ద ఎత్తున బిజెపి ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు మన జిల్లాలో ఉన్నటువంటి సంచారజాతులైన వారు బుడగజంగాలు ,పూసల, దేవర, గంటసాయిబు, దాసరి ,దొమ్మరి ,రెల్లి ,వడ్డెర ఎరుపుల, యానాది ,బుడబుక్కల, పిచ్చిగుంట ఇలా అనేక జాతులు తరలి రావాలని కోరారు. వారి సమస్యల పరిష్కారం కోసం సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభలో వారికి స్థిర నివాసం కలగాలి, విద్యా అవకాశం అందాలి, కలలకు గుర్తింపు రావాలి, వారసత్వం గౌరవించబడాలి అని ఎన్నో సంవత్సరాలుగా వారు కలలు కన్నారనీ, అవన్నీ సాధన కోసం ఈ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభలో సంచార జాతులు వారందరూ పాల్గొని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగల ఆదినారాయణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య ,బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ ,పట్టణ ప్రధాన కార్యదర్శి గిరీష్ ,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం


అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

కె.వి పల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త:

మండలంలోని ఎంవి పల్లి పంచాయతీ ఎర్ర కొండక్కగారేపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం పులిచెర్ల శ్రీనివాస స్వామి దీక్షితులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి అనంతరం సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం తిలగించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదానం కూడా నిర్వహించారు.

## ఘనంగా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట



తంబళ్లపల్లె ఆగస్టు 20 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ పరిధిలోని మోడల్ స్కూల్ లో మల్లయ్య కొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి, పద్మావతమ్మ దంపతుల ఆర్థిక సహకారంతో సరస్వతి ఆలయం నిర్మించారు. బుధవారం పాఠశాలలోని సరస్వతి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనుగొండ మద్దిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరి తల్లిదండ్రులతోపాటు పాఠశాలకు జన్మభూమికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలోని80 విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, ఎంఈఓ నాగ సుబ్బరాయుడులు మాట్లాడుతూ పాఠశాలలో సరస్వతి ఆలయంతోపాటు విగ్రహ కార్యక్రమం నిర్వహించిన మాజీ మల్లయ్య కొండ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి, పద్మావతమ్మ దంపతులు ఆదర్శప్రాయులని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి వారం ఫ్రైడే నీ డ్రైడ్గా పాటించాలి




రామాపురం ఆగస్టు 20. ప్రభాతవార్త

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భముగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మరియు జిల్లా మలేరియా అధికారి అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు గువ్వా చెరువు యం పి. పి . స్కూల్ నందు సబ్ యూనిట్ అధికారి జి జయరామయ్య బి.రేఖ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో దోమల నివారణ, ర్యాలీ మరియు ప్రతిజ్ఞచేయడం జరిగినది. వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగీ, చికున్ గునియా, బోధకాలు వంటి వ్యాధులు వస్తాయని,కీటక జనీత వ్యాధులపై అవహహన కల్పించడం జరిగినది, ప్రతి వారం ఫ్రైడే డ్రైడే తప్పనిసరిగా చేయాలని, ఇంటిలో మరియు పరిసరాలలో నిలువనీరు లేకుండా చేయాలని ఆరోగ్య విద్య ద్వారా తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో, సబ్ యూనిట్ అధికారి జయరామయ్య, రేఖనాయక్ కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్ .పి క్రిస్టఫర్ ఓబులేసు హెల్త్అసిస్టెంట్లు ప్రేమిలమ్మ. ఇంద్రజా ఆశలు పాల్గొన్నారు.

## చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయుడు దత్తత తీసుకొని తీర్చిదిద్దాలి


విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్న ఏఎన్ఓ కుమార్

లక్కిరెడ్డిపల్లి; ఆగస్టు 20, ప్రభాతవార్త

చదువులు వెనుకబడిన విద్యార్థులను ప్రతి ఉపాధ్యాయుడు దత్తకు తీసుకొని వారినీ తీర్చిదిద్దాలని అసిస్టెంట్ అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ పివి ఎన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి లోని ఏపీ మోడల్ స్కూల్ ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఇంటర్మీడియట్లో 100 ఉత్తీర్ణత సాధించాలన్నారు ప్రభుత్వ అందించిన విద్యాశక్తి మెటీరియల్ అందరికీ అందించారా లేదా అని ప్రిన్సిపాల్ అడిగి తెలుసుకున్నారు ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వం అందించిన హ్యాండ్స్ బుక్స్ ను ఫాలోఫ్ అయ్యి విద్యార్థులకు బోధించాలన్నారు విద్యా శక్తి ప్రతి విద్యార్థికి అన్ని సబ్జెక్టులు చదివేది వ్రాయించేది నేర్పించాలన్నారు ప్రైవేటు పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు అలాగే ఎన్ఎంఎం పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించి అందరూ మెరిట్ స్కాలర్షిప్ సాధించాలన్నారు పిల్లల హాజరు శాతము తగ్గకుండా చూడాలన్నారు విద్యార్థి 100 హాజరు ఉండాలని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం భోజనాన్ని పరిశీలించారు అనంతరం హాస్టల్ వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహాలోని పిల్లల వివిధ విధానాల గురించి వార్డులు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఏ ఏ ఎం ఓ షమీ ప్రిన్సిపాల్ రమేష్ ఉల్లా ప్రిన్సిపాల్ వి రమేష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొదించుకోవాలి

కడప: ఆగస్టు 20 ప్రభాతవార్త.



ఫ్రెష్మెన్ ఇండక్షన్ ప్రోగ్రామ్2025లో భాగంగా కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం "పర్సనాలిటీ డెవలప్మెంట్"పై ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని 21 ఆగస్టు 2025 న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటకల్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగాధిపతి, ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్ మరియు బిహేవియరల్ ట్రైనర్ డాక్టర్ వరప్రసాద్ గారు ప్రధాన వక్తగా హాజరయ్యారు.కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు వంటి అంశాలను చక్కగా వివరించారు. సెషన్లో భాగంగా లైవ్ డెమోన్స్ట్రేషన్లు, వాస్తవ సంఘటనల చర్చలు, ప్రశ్నోత్తరాలు నిర్వహించబడ్డాయి. డాక్టర్ వరప్రసాద్ చురుకైన శైలి, జీవితానికి దగ్గరగా ఉండే ఉదాహరణలు విద్యార్థులపై ప్రత్యేక ముద్ర వేశాయి. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి ప్రొఫెసర్, హెచ్ అండ్ ఎస్ విభాగ అధిపతి; డాక్టర్. టి. రమేష్ బాబు, . ఎమ్. మేరీ జాస్మిన్ , ఇండక్షన్ కార్యక్రమ నిర్వాహకులు; అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ పాలన సంస్కరణలే దేశ అభివృద్ధికి దోహదం

ప్రొద్దుటూరు ఆగస్టు 20 ప్రభాతవార్త



భారతదేశాన్ని ఆధునిక యుగంలోకి తీసుకువెళ్లిన దూరదృష్టి గల నాయకుడు నాయకుడు రాజీవ్ గాంధీ అని నాటి రాజీవ్ గాంధీ పాలన సంస్కరణలే నేటి దేశ అభివృద్ధికి దోహదం చేస్తున్నాయని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష తెలిపారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఎప్పటికీ స్ఫూర్తి దాయకుడైన మహానేత అని, శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి బాటలు వేసిన మార్గదర్శకుడు ప్రజాస్వామ్య విలువలకు జీవం పోసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని వివరించారు. దేశాభివృద్ధి కోసం కలలు కన్న మహానేత అని, శాస్త్ర సాంకేతిక రంగానికి మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. 21వ శతాబ్దం యువత శతాబ్దం అని విశ్వసించిన దూరదృష్టి నాయకుడు అన్నారు. భారత భవిష్యత్‌ను ఆలోచించిన నాయకుడు అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వినమ్ర నివాళులు అర్పించారు.

## ఆదిత్యలో ఆవిష్కాంద్ర ప్రారంభోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్త :

మదనపల్లె సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఆట్టహాసంగా ఆవిష్కాంద్ర ప్రారంభోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఎం నారా చంద్రబాబునాయుడు మంగళగిరిలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హాబ్‌ను ప్రారంభించారు. దీనిని పురస్కరించుకొని కళాశాల కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, కళాశాల అధ్యక్షులు నాగమల్లారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇన్నోవేషన్ అవశ్యకతపై తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రాయుడు మాట్లాడుతూ స్టార్టప్ ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆదిత్య కళాశాల నుంచి 400మంది విద్యార్థులు, 8మంది ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ వర్చువల్లాగా పాల్గొన్నారు.

## రామాలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

ఒంటిమిట్ట ఆగస్టు 20( ప్రభాతవార్త)



తిరుమల తిరుపతి దేవస్థానాలకు అనుసంధానంగా ఉన్న ఆంధ్ర భద్రాద్రి ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 24వ తేదీ నుంచి 26వ తేదీ వరకు పవిత్ర ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు బుధవారం టిటిడి పాలక వర్గాలు తెలిపాయి. ఆగస్టు 23 సాయంత్రం అంకురార్పణతో పవిత్రోత్స వాలకు అర్చకులు నాంది పలుకుతున్నట్లు స్పష్టం చేశారు. జాతా సూచం, మృత సూచం వేళల్లో ఆలయ ప్రవేశ నిషిద్ధం వల్ల, ఆలయానికి వస్తున్న యాత్రికుల వల్ల గాని సిబ్బంది వల్ల గాని తెలిసి తెలియక చేసిన చిన్న చిన్న పొరపాటులు పటాపంచలయ్యేందుకు ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలిగించకుండా ఉండేందుకు ప్రతి ఏడాది మూడు రోజులపాటు ఆలయంలో పవిత్రోత్స వాలు అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని కావున ఈ ఏడాది కూడా ఆగస్టు 23 నుంచి 26వ తేదీ వరకు వైభవంగా పవిత్రోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఇందులో భాగంగా 24వ తేదీ ఉదయం చతుష్టార్చన, పవిత్ర ప్రతిష్ట సాయంత్రం పవిత్ర హోమం, నివేదన , శాత్తుమురై తదితర పూజలు అర్చకులు నిర్వహిస్తున్నట్లు, ఆగస్టు 25 ఉదయం పవిత్ర సమర్పణ , సాయంకాలం యాగశాలలో వైదిక పూజ హోమ కార్యక్రమాలు, నివేదన, 26 ఉదయం మహా సంప్రోక్షణ, పూర్ణాహుతి ,పవిత్ర విసర్జన, కుంభ ప్రోక్షణ, సాయంత్రం అంగరంగ వైభవపేతంగా గ్రామ పురవీధుల గుండా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్స వమూర్తుల గ్రామోత్స వం నిర్వహిస్తున్నట్లు కావున యావన్మంది భక్తులు ఆలయానికి వచ్చి విశేషంగా పవిత్రోత్స వాల్లో పాల్గొని శ్రీరామచంద్ర ప్రభువు కృపా కటాక్షాలకు నోచుకోవాలని టిటిడి సిబ్బంది తెలిపారు.

## విద్యార్థులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి


విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం

కురబలకోట, ఆగస్టు 20 ప్రభాతవార్త :

విద్యార్థులు వ్యాపార వేత్తలుగా ఎదగాలని హైదరాబాద్‌కు చెందిన స్టూడెంట్స్ ట్రైబ్ కంపెనీ సిఈఓ శ్రీచరణ్ లక్కరాజు అన్నారు. బుధవారం మదనపల్లె సమీపంలోని మిట్స్ టీమ్డ్ టుబి యూనివర్శిటిలో విద్యార్థులు-వ్యాపార వేత్తలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. విద్యార్థులు ఎదగడానికి పలు అంశాలను ఆయన వివరించారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను వివరించారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని సీరియస్‌గా తీసుకోరాదని క్షుణ్ణంగా, క్లుప్తంగా అర్థం చేసుకోవాలన్నారు. జనరేటింగ్ ఫ్రీ ట్రైనిడ్ ట్రాన్స్‌పార్మర్ల గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ముందుగా ప్రస్తుత పరిశ్రమల్లో జరుగుతున్న లేటెస్ట్ టెక్నాలజీపై అవగాహన అవసరం అన్నారు. వ్యాపార వేత్తలుగా ఎదగడానికి ఇంజనీరింగ్ ఒక్కటే కాదని అదనంగా ఆర్టిఫిషియల్, డేటాసైన్స్, రోబోటెక్స్ వంటి కోర్సులపై కూడా దృష్టి సారించాలన్నారు. ప్రతి మూడునెలలకు ఒక్కసారి నూతన సాంకేతిక పద్ధతులు వస్తున్నాయని వాటిపై దృష్టి సారించాలన్నారు. ఇంజనీరింగ్ కోర్సులో సందేహాలను విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యా వ్యాపార రంగంలో పీలేరు అభివృద్ధి

పీలేరు ఆగస్టు 20 ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రం పీలేరు విద్య, వ్యాపార రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతోంది. పిల్లల చదువులు, వ్యాపారాలు, ఇతర కారణాల నిమిత్తం చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు పీలేరుకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పరుచుకున్నారు. ఇలా పీలేరు పంచాయితీ పరిధిలో 60 వేల మంది జనాభా ఉన్నారు. వీరికి తోడు పరిసర ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఇతర అవసరాల నిమిత్తం ప్రజలు పీలేరుకు వస్తున్న వారు రోడ్డుపై నడవాలంటే బెంబేలెత్తిపోతున్నారు.

### ఆక్రమణల పర్యావసానం

ప్రధాన రహదారులు వెంట కాలినడక బాటలు వ్యాపారులు ఎక్కడికక్కడ ఆక్రమించుకుని రోడ్డుపైకి నిర్మాణాలు చేపట్టేశారు. దీంతో పాదచారులు రోడ్డుపై నడవాలంటే హడలిపోతున్నారు. రోడ్డుకిరువైపులా ద్విచక్రవాహనాల పార్కింగ్ తో జనాలు నడవడానికి వీలులేకుండా ఉంటోంది .ఒక పైపు ఆర్వోబీ పనులు జరుగుతుండగా వాహనాలు, పాదచారలు రోడ్డుపైనే నడవాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రోడ్డుపై దూసుకొచ్చే ఆటోలు, ద్విచక్రవాహనాలకు తోడు బస్సులు, వాణిజ్య వాహనాలు, ఇతర ట్రావెల్ వాహనాలు తాకిడికి రోడ్డుపై నడవాలంటే దినదిన గండంగా మారింది. నడకదారులు ఆక్రమణలతో చెత్తాచెదారం, వ్యర్థాలు కాలువల్లో ఇరుక్కుపోయి పారిశుద్ధ్య పనులు చేయలేని పరిస్థితి నెలకొని ఉంది. దీంతో మురుగు ముందుకు పారే అవకాశం లేకపోవడంతో రోడ్డుపై పారుతూ ఉంటుంది.

### ఎక్కడెక్కడంటే

పీలేరు పట్టణంలోని ముఖ్యంగా తిరుపతి మార్గంలోని నాలుగు రోడ్ల కూడలి నుంచి వివేకానంద వలయం వరకు నడక దారులు ఆక్రమణల చెరల్లో ఉన్నాయి. చిత్తూరు మార్గంలోని నాలుగు రోడ్ల కూడలి నుంచి రిషి ఆసుపత్రి వరకు నడకదారులు ఆక్రమణలకు గురయ్యాయి. మదనపల్లె మార్గంలో నాలుగు రోడ్ల కూడలి నుంచి పంచాయతీ మిట్ట వరకు ఇదే సమస్య నెలకొని ఉంది ముఖ్యంగా అత్యంత రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాడు, రేగళ్ల ఆరోగ్య ఉప కేంద్రం, ఎస్వీమహల్, సత్యప్రియ లాడ్జి వద్ద నడక దారులు ఆక్రమించుకుని వ్యాపారాలు నిర్వహిస్తుండడంతో ఇక్కడ పాదాచారులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు.

### పట్టించుకోని పోలీసు, పంచాయతీ అధికారులు

పట్టణంలో నడక దారులు ఆక్రమణలకు గురై ప్రజలు రోడ్డుపై నడవాలంటే భయపడుతూ ప్రమాదాలకు గురౌతున్నారు. కేసులకు భయపడుతు చికిత్స చేయించుకుని ఎవరిదారిన వారు వెళ్లిపోతున్నారు పంచాయతీ అధికార పాలక వర్గాలు ఇవేమీ పట్టింకుకోవడం లేదు. ఈ ఆక్రమణల ఫలితంగా ట్రాపిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నా పోలీసులు నోరు మెదపడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి..

## రాష్ట్ర పురపాలక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మర్రి రవి

రాజంపేట, ఆగస్టు 20 ప్రభాతవా ర్త



వైయస్సార్సీపి రాష్ట్ర పురపాలక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి కుమార్ ను నియమిస్తూ వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు బుధవారం అందినట్లు మరి రవి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర రాష్ట్ర స్థాయిలో కార్యదర్శి పదవి ఇచ్చినందుకు పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఉమ్మ చేయకుండా మున్సిపాలిటీలకు సంబంధించి ప్రజల సమస్యల పరిష్కారానికి , పార్టీ వాణి వినిపించేందుకు అంకితభావంతో పని చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అనుమతులు పొందాలి


రాయచోటి, ఆగస్టు 20 ప్రభాతవార్త.



మండల వ్యాప్తంగా గ్రామాలలో, మండల కేంద్రంలో, వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసే వినాయక విగ్రహాల ఏర్పాటుకు నిబంధనలతో కూడిన అనుమతులు పొంది ఉండాలని ఎస్ఐ భక్తవత్సలం మండల ప్రజలకు తెలియజేశారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలో కమిటీ సభ్యులు వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ముందస్తుగా అనుమతులు తీసుకోవాలన్నారు వినాయక ఉత్స వాలు సందర్భంగా ఊరేగింపు సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు శాంతి భద్రతలకు విగాతం కలగకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు మండపాల వద్ద కేవలం భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే పెట్టుకోవాలన్నారు వినాయక చవితి పర్వదినానికి ముందుగానే విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు పొందాలన్నారు అదే సమయంలో నిమజ్జనం చేపట్టే ప్రాంతం తేదీలవారీగా పొందుపరచాలన్నారు వినాయక ఉత్స వాలను మండల వ్యాప్తంగా శాంతియుతంగా జరుపుకోవాలని, ప్రజలు కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలన్నారు.

## గ్రామాలలో రైతుల కోసం పొలం పిలుస్తుంది

మైదుకూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:




మండలంలోని ఆదిరెడ్డి పల్లె, ముదిరెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ వరిలో కాలిబాటలు మరియు ఎరువుల వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.అలాగే మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల గురించి రైతులకు వివరించారు, ప్రధాన మంత్రి ఫసల్ బీమా కింద ఇన్సూరెన్స్ కట్టుకోవాల్సిన రైతులు ఈ నెల 30 లోపు సమీప రైతు సేవ కేంద్రం లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోగలరని తెలియజేశారు అలాగే కె.వి.కె శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ అరటి మరియు పశువు పంటలలో తీసుకోవలసిన మెలకువలు గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెటర్నరీ సైంటిస్ట్ విజయనిర్మల,గ్రామ ఉద్యాన సహాయకురాలు ఎం.ఝాన్సీ లక్ష్మి, ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## ఆటోవాలాలను ఆదుకోలంటూ ధర్నా

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ



ధర్నాచేస్తున్న దృశ్యం

మదనపల్లె, ఆగస్టు 20 ప్రభాతవార్త :

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరుతూ బుధవారం మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఆటో వర్కర్స్ జిల్లా కార్యదర్శి ముబారక్‌లు మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం కూటమి ప్రభుత్వం కల్పించడంతో ఆటోవాలాలు దివాలు దీస్తున్నారని తెలిపారు. ఆటో వాలాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు వాహన మిత్ర పథకాన్ని అమలు చేసి ఆదుకోవాలన్నారు. అందరికి న్యాయం జరిగేలా ఆటో డ్రైవర్ల సమస్యలను కులకుంశంగా మంత్రివర్గంలో చర్చించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆటోలకు ఎప్‌సి సేవలు మదనపల్లె ఆర్టీఓ కార్యాలయంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, తిరుమల, దేవా, రెడ్డప్ప, చంద్రశేఖర్, కరీముల్లా, అస్లాం, రమణ నాయక్, వీర్రాజు, షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ పోటీలలో బహుమతి


బహుమతులను అందజేస్తున్న దృశ్యం

పీలేరు ఆగస్టు 20 ప్రభాతవార్త:

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వం సందర్భంగా పీలేరులోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో డి.ఆర్.సి. సమావేశంలో భాగంగా ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో అన్నమయ్య జిల్లాలోని మొత్తం 9 కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి కళాశాల నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్టిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, వాల్మీకిపురం నుంచి పి. ఖుష్బు, కెమిస్ట్రీ, 3వ బహుమతి సాధించింది. ఎస్. అర్షియా కౌసర్ కెమిస్ట్రీ, పార్టిసిపేషన్ ధ్రువపత్రం అందుకుంది. ఈ విజయానికి గాను ప్రిన్సిపాల్ డా. జి. పెద్దప్ప రాజు డి.ఆర్.సి. కోఆర్డినేటర్ శ్రీమతి ఎల్. విజయలక్ష్మి ,ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ శ్రీ ఎ. ప్రవీణ్ కుమార్ విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

## మున్సిపాలిటీలో సమీక్ష సమావేశం



బద్వేల్ అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త

బద్వేల్ పురపాలక కార్యాలయం నందు మునిసిపల్ చైర్మన్ ఛాంబర్ నందు బుధవారం వివిధ డెవలప్ మెంట్ వర్క్స్, హౌసింగ్ ,వాటర్ సప్లై మరియు లైటింగ్ వంటి అంశాల పై ఉద్యోగులతో మునిసిపల్ ఛైర్మెన్ వి.రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు ఇస్తూ పనులు జరిగేటప్పుడు ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షిస్తూ క్వాలిటీ తగ్గకుండా చూడాలన్నారు. వీటితోపాటు వివిధ అంశాలపై ఆయన సూచనలు ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, డిఈఈ సుమన్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వినోద్,అసిస్టెంట్ ఇంజనీర్ లు మహేష్,బాబు మరియు అమెనిటీస్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

## ప్రతి విద్యుత్ కార్మికులు ఇన్సూరెన్స్ చేసుకోవాలి

పులివెందుల, ఆగస్ట్ 20,ప్రభాత వార్త:



ప్రతి ఒక్క విద్యుత్తు కార్మికుడు కూడా ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవడం వల్ల కుటుంబాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని స్టేట్ బ్యాంక్ మేనేజర్ మైసూరా రెడ్డి తెలిపారు. బుధవారం పులివెందుల పట్టణంలోని స్థానిక డివిజన్ కార్యాలయంలో ఉన్న విద్యుత్తు కళా వేదిక వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మేనేజర్ మైసూరా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వ్యక్తిగత రుణములు కూడా ఇవ్వడం జరుగుతుందని ఉద్యోగులకు వారి నెలసరి ఆదాయం కంటే 30 రెట్లు ఇవ్వబడునని కనీస లోను మొత్తం లక్ష రూపాయలు నుండి 35 లక్షల వరకు ఇవ్వబడునని అతి తక్కువ రేట్లకే లోన్ కూడా ఇవ్వడం జరుగుతుందని, అలాగే పెన్షన్ రుణములు కూడా నెలసరి పెన్షన్ కు 18 రెట్లు ఇస్తూ అధికంగా 20 లక్షల వరకు రుణం కూడా మంజూరు చేస్తామన్నారు. ఉద్యోగం లేని వారికి కూడా పథకాలు కలవని అతి తక్కువ ధరలకే కుటుంబాలకు అతి తక్కువ ప్రీమియంలో కుటుంబ మొత్తానికి ఆ రోగ్య మరియు బీమ పథకాలు కూడా వర్తిస్తాయనీ కాబట్టి ప్రతి ఒక్కరు కూ డా ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవడం వల్ల మీ కుటుంబానికి కూడా భద్రత మరి యు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ప్రసాద్ రెడ్డి, ఏడిఈ గురు మోహన్ రెడ్డి , నియోజకవర్గ ఏఈలు, లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్ల, కార్మి కులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

పులివెందుల, ఆగస్ట్ 20, ప్రభాత వార్త:




పులివెందుల కదిరి రోడ్డు మార్గాన నూతనంగా వెలిసిన శ్రీ కొండ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కొండ అభయాంజనేయ స్వామిని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి మరియు బిజెపి నాయకులు మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామికి ప్రీతికరమైన శ్రావణమాసం మంగళవారం ఇక్కడ కొండ అభయాంజనేయ స్వామి దర్శనం ఇవ్వడం శుభపరిణామం అన్నారు ఇక్కడ శ్రీ కొండా అభయాంజనేయ స్వామి వేలవడం వలన చుట్టుపక్కల గ్రామాలకు మంచి జరుగుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు ప్రజలు మరియు భక్తుల కోరిక మేరకు ఇక్కడ ఆలయ నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీరం విద్యాసంస్థల అధినేత సుబ్బారెడ్డి రాష్ట్ర సంస్కృతి కార్యక్రమాల కన్వీనర్ భాను ప్రకాష్ బిజెపి జిల్లా ప్రధాన గాలి హరిప్రసాద్ పులివెందుల హిందూ జేఏసీ కన్వీనర్ కోప్పల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు లచ్చుమయ్య పవన్ కుమార్ నవీన్ కుమార్, వాజ్పేయి మరియు బిజెపి నాయకులు హిందూ సంఘాల నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.